# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దర్శం నారాయణ

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

28 మార్చి 2025

సంపుటి : 273

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

తాత్కాలిక అధ్యక్షుడు యూనస్ కు మోదీ లేఖ

న్యూఢిల్లీ, ,తరంగాలు

బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోదీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శు భాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్

-మిగతా 3 లో

# డీలిమిటేషన్‌కు అంగీకరించం

## డీ లిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఏపీ విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సీఎం రేవంత్

హైదరాబాద్,తరంగాలు

డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం

-మిగతా 3 లో







# ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లు

వెల్లడించిన కాగ్ నివేదిక ...

అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

హైదరాబాద్ ,తరంగాలు

తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా,

-మిగతా 3 లో



## స్టాలిన్ బుట్టలో పడి కేంద్రం పై నిందలు

డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బీజేపీ

హైదరాబాద్, తరంగాలు

అసెంబ్లీలో డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బీజేపీ వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద

-మిగతా 3 లో



# మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

- ఆగ్రహం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు
- నో ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్

అమరావతి;తరంగాలు

తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను

-మిగతా 3 లో

## 400 ఎకరాల వేలం ప్రక్రియను ఉపసంహరించుకోవాలి

సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్, తరంగాలు



జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం పక్రియను వెంటనే ఆపాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల

-మిగతా 3 లో

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

## మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.



- దొడ్డు వడ్లకు కూడా 500 బోనస్ ఎక్కడ పోయింది
- బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కేటీఆర్

హైదరాబాద్,తరంగాలు

కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న

-మిగతా 3 లో

# అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

- చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం
- దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది
- ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ, ,తరంగాలు

అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి

-మిగతా 3 లో

# టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి

మహబూబ్‌నగర్,తరంగాలు



దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం

-మిగతా 3 లో

# వినూత్న శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను రైతులు వినియోగించుకోవాలి









## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి,27 మార్చి, తరంగాలు

వినూత్న శాస్త్రీయ సాంకేతిక పద్ధతులను రైతులు వినియోగించి అధిక రాబడి పొంది ఆర్థికంగా పురోభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ లోని రంగషాయిపేట ఎస్ కే ఫంక్షన్ హాల్ లో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ముగింపు సమావేశానికి గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆధునికమైన విత్తనాలు, తగినంత విద్యుత్ సరఫరా సులభతరమైన మార్కెట్ అందుబాటులో పొందేటట్లు చూసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈలాంటి రైతు ఉత్పాదక మేళాలు రైతుల్లో కొత్త అధ్యాయానికి బాటపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలో ఒక నూతన అధ్యాయాన్ని జోడిస్తాయని అన్నారు. మండలాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు .ఈ మేళా ద్వారా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు అందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ సేంద్రియ పద్ధతులను అమలు చేసి ఎఫ్ పి ఓ లు అభివృద్ధి సాధించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నియంత్రించేలా ఒక ఎఫ్ పి ఓ తయారుచేసిన టీ కప్పుల మాదిరిగా వినూత్నంగా ఆలోచించి ఆవిష్కరణ చేయాలని అన్నారు.

రైతు ఉత్పాదక సంస్థల ద్వారా రైతులు ఉత్పత్తులను సమష్టిగా మార్కెటింగ్ ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చేసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి ప్రయోజనాలు పొందాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళ 2025 క తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 40 కి పైగా ఎఫ్ పి ఓ లు మరియు వ్యవసాయ అనుబంధ శాఖలు 10కి పైగా వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు. సాంకేతికత బదిలీలో భాగముగా వివిధ విషయ నిష్ణాతులు,ఎఫ్ పీ ఓ లకు రైతు ఉత్పత్తి దారు సంఘాల స్వావలంబన ,వ్యవసాయ అనుబంధ రంగాలలో పాటించవలసిన మెలకువలు, వివిధ రుణ సదుపాయములపై అవగాహన, బాంకు లింకేజ్, విభిన్నతతో, వైవిధ్యంగా ఎఫ్పీ వోలు చేపట్టవలసిన కార్యక్రమాలు, కార్యచరణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి పథకాలు వాటి సద్వినియోగం, వివిధ శాఖలకు చెందిన విషయ నిష్ణాతులతో అనుసంధానం తదితర అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి సంగీతలక్ష్మి, సంఘటితంగా నిర్వర్తించవలసిన కార్యక్రమాలు,... జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ, వ్యవసాయం పౌల్ట్రీ, పశువుల మరియు గొర్రెల పెంపకం పైన....ఆపేడ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పెద్ద స్వామి, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ మరియు ఎగుమతి తదితర అంశాలపై, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, అసిస్టెంట్ మార్కెటింగ్ మేనేజర్ శరత్ బాబు, విత్తన ఉత్పత్తి, వివిధ లైసెన్సులు పొందే ప్రక్రియ, హిందుస్థాన్ ఇండియా లిమిటెడ్,వెంకట సుధాకర్ సురక్షిత పురుగుమందుల వాడకంపై అవగాహన, సంయుక్త సంచాలకులు, మార్కెటింగ్ శాఖ శ్రీనివాస్ ... మార్కెటింగ్ లింకేజీ పైన అవగాహన, జిల్లా సహకార శాఖ అధికారి నీరజ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఉమా రెడ్డి, వ్యవసాయ సాగులో అధునాతన పద్ధతులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వరంగల్, అధ్యక్షులు రవీందర్ రెడ్డి వాణిజ్య అంశాల పైన,... కరాని రాజేష్, ఎండుమిర్చి ప్రాసెసింగ్, విలువ జోడింపు, ఎగుమతుల పైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ మేళలో వివిధ ఏఫ్ పీ ఓలు 40 స్టాళ్ళుఏర్పాటు చేయగా, అందులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన స్టాల్ నిర్వాహకులకు. కలెక్టర్ చేతుల మీదుగ్స్ ప్రథమ, ద్వితీయ , తృతీయ నగదు బహుమతులు అందించడం తో పాటు 37 స్టాళ్ల ఎఫ్ పీ ఓ ప్రతినిధులకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలు కలెక్టర్ ప్రదానం చేశారు.ఈ మూడు రోజుల మేళాలో సుమారు 40 ఎఫ్.పి.ఓలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయని, విక్రయించాయని, దాదాపు 2500 మంది రైతులు ఈ మెళను సందర్శించారు. సుమారు లక్షన్నర రూపాయల ఎఎఫ్ పీఓల ఉత్పత్తులు స్టాళ్లలో అమ్మకం జరిగింది.

ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి( డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్) రమన్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్మోహన్రావు, నాబార్డు ఏజీఎం రవి, లీడ్ బ్యాంకు మేనేజర్ వరంగల్ రాజు, కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్, మామునూరు రాజన్న, జిల్లాకు చెందిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల మండల, క్లస్టర్ మరియు గ్రామస్థాయి అధికారులు, 600 మందికి పైచిలుకు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళి





**మిర్యాలగూడ ఆర్సీ, 27మార్చి,తరంగాలు:** పాశం వెంకట్ రెడ్డి (102 సంవత్సరాలు) పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు నివాళులర్పించారు. మిర్యాలగూడ దొండవారిగూడెం గ్రామానికి చెందిన పాశం వెంకట్ రెడ్డి (102 సంవత్సరాలు) స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసకున్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి దొండవారిగూడెం గ్రామానికి చేరుకొని పాశం వెంకట్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ప్రగడా సంతపాన్ని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాశం నరసింహ రెడ్డి, చోవగాని బిక్షం గౌడ్, అలగుబెల్లి గోవిందా రెడ్డి, నామిరెడ్డి విజయేందర్ రెడ్డి, ఎలాకాని రమణ, చిర్ర మల్లేష్, కృష్ణయ్య,పాశం వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీలో ఎస్సారెస్పీ కెనాల్ కాలువ పై చర్చించిన ఎమ్మెల్యే నాగరాజు



**హైదరాబాద్,27మార్చి,తరంగాలు**

:అసెంబ్లీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎస్సారెస్పీ కెనాల్ కాలువ పై చర్చించారు.ఎస్సారెస్పీ డిబిఎం 48 ప్రధానంగా కాకతీయ కెనాల్ ను గతంలో మంత్రిగా కడియం శ్రీహరి పని చేసినప్పుడు కెనాల్ ప్రారంభించడం జరిగింది.ఈ కెనాల్ ద్వారా ఒక నా వర్ధన్నపేట నియోజకవర్గమే కాకుండా మహబూబాబాద్,డోర్నకల్ నియోజకవర్గాల వరకు సుమారు 1లక్ష 50 వేల ఎకరాల సాగునీరు అందుతుంది.కాబట్టి దీనిని రీ జనరేషన్ చేయవలసిన బాధ్యత మన మీద ఉన్నది. ఎందుకంటే గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కెనాల్ కాలువలో పూడిక కాదు కదా శుభ్రం కూడా చేయలేదు.దీని వల్ల కెనాల్ కి నీరు విడుదల చేసినప్పుడు నీరు అంతా పక్కదారి పట్టి వృధా అవుతూ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు.మీ ద్వారా సంబంధిత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని అసెంబ్లీలో కోరారు.

## మల్లమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న

### డివిజన్ యాదవ సంఘం మిర్యాలగూడ గౌరవాధ్యక్షుడు చింతలచెరువు లింగయ్య



**మిర్యాలగూడ ఆర్సీ, 27మార్చి,తరంగాలు:**

తడకమళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ యాదవ సంఘం నాయకులు బోర మారయ్య సతీమణి బోర మల్లమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం మల్లమ్మ దశదినకర్మ కార్యక్రమంలో డివిజన్ యాదవ సంఘం మిర్యాలగూడ గౌరవాధ్యక్షుడు చింతలచెరువు లింగయ్య యాదవ్ పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చేగోండి మురళి యాదవ్, గౌరవ సలహాదారు గుండె బోయిన నాగేశ్వరరావు యాదవ్, గౌరవ సలహాదారు కేపీ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతి

**ఎల్లారెడ్డిపేట 27మార్చి,తరంగాలు:**

ఎల్లారెడ్డిపేట మండలం పదిరా గ్రామం శివార్లో గల సిరిసిల్ల నుండి కామారెడ్డి వెళ్లే దారిలో గల వాగు బ్రిడ్జి పై ఏర్పడిన గుంత వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూలమలుపుకు అతి సమీపంలో గుంత ఉండడంతో ఇక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంటను పూర్తి మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుచున్నారు.

## భువనగిరి డీసీపీ ఆకాంక్ష యాదవ్ ని సన్మానించిన ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు

గ్రామాల్లో స్థానిక సంస్థల ఎలక్షన్ ఉన్నందున పోలీస్ పికెట్స్ఏర్పాటు చేయాలని కోరిన పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



**మార్చి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా నూతన డిసిపి ఆకాంక్ష యాదవ్ ని డిసిపి ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన బట్టు రామచంద్రయ్య, కొడాలి వెంకటేష్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేదలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తిడిలకు లోన్అవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డాల్ఫిన్ హెూటల్ స్వర్ణగిరి రోడ్డు క్రాస్ వద్ద ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో బిఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య సామాజికవేత్త కొడారి వెంకటేష్,ఎడ్ల మహాలింగం,శరత్ యాదవ్, ధనంజన్న, వట్టెం మధు, సాయిరాం, శంకర్,వంశీ, హరికృష్ణ గౌడ్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గణపురం అంగడి వేలం



**గణపురం, మార్చి 27 (తరంగాలు):** నేడు శుక్రవారం గణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగడివేలాన్ని నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల. విజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే అంగడిని 2025 -26 సంవత్సరానికి గాను వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనాలని కోరారు. వేలంలో పాల్గొనడానికి రెండు లక్షల రూపాయలు మొదట డిపాజిట్ గా గ్రామ పంచాయతీకి చెల్లించి రసీదు తీసుకోవాలని తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కి ధన్యవాదాలు

-జర్నలిస్టుల గొంతు పార్లమెంట్ లో వినిపించినందుకు కృతజ్ఞతలు
-జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 27(తరంగాలు) ఖమ్మం :** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల్లో రైల్వే పాసులను కేంద్రం రద్దు చేయడం కూడా ఒకటి,గతంలో జర్నలిస్టులకు రైల్వే ప్రయాణం చేసినప్పుడు 50% రాయితీతో టికెట్ సదుపాయం కల్పించారు.కేంద్ర లో బీజేపీ అధికారంలోకి వచ్చాక అనేక రాయితీలను ఎత్తివేసినట్టుగానే జర్నలిస్టుల రైల్వే రాయితీ కూడా తొలగించారు.కరోనా సమయంలో రాయితీ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు చెప్పుకొచ్చిన కేంద్రం...ఆ తర్వాత పూర్తిస్థాయిలో జర్నలిస్టులకు ఇచ్చే రాయితీ పాసులను నిలిపివేసింది.దీంతో జర్నలిస్టులు ప్రయాణ సమయంలో ఆర్థిక భారం మోయాల్సి వస్తుంది.ఇదే అంశాన్ని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,కార్యదర్శి చిర్రా రవి నేతృత్వంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.సమగ్ర వివరాలు తనకు ఇవ్వాలని ఈ అంశాన్ని పార్లమెంట్లో ప్రస్తావిస్తారని ఎంపీ సూచించడంతో... ఈనెల 21వ తేదీన పూర్తి వివరాలను టీజేఎఫ్ లెటర్ హెడ్ మీద రాసి,ఎంపీ రవిచంద్ర కి మెయిల్ ద్వారా పంపడం జరిగినది.టీజేఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నుంచి ఎంపీ రవిచంద్ర కి ఫోన్ చేసి జర్నలిస్టుల రాయితీ అంశాన్ని వివరించడం జరిగింది.ఇట్టి అంశాన్ని పార్లమెంట్లో ప్రస్తావించి,జర్నలిస్టులకు రాయితీ కల్పించాలని,తిరిగి రైల్వే పాసులు జారీ కొరకు కేంద్రం చర్యలు చేపట్టాలని కోరడం పట్ల టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) పక్షాన యావత్ జర్నలిస్టుల తరపున రవిచంద్ర కి కృతజ్ఞతలు ధన్యవాదాలు, తెలియజేస్తున్నాం.మీ సహకారానికి సదా రుణపడి ఉంటామని ఖమ్మం జిల్లా మీడియా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవికుమార్ కార్యదర్శి, టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రోబెల్ మోడల్ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు







**గణపురం మార్చి 27(తరంగాలు):** మండల కేంద్రంలోని ప్రోబెల్ మోడల్ హైస్కూల్లో గురువారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే, ఓపెన్ హౌస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నర్సరీ ఎల్ కేజీ యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం అకాడమీ లో బోధించిన పాఠ్యాంశాలు చార్ట్స్ డెమో ప్రదర్శనలు వివిధ కృత్యాలు రైమ్స్ తల్లిదండ్రులు వారి పిల్లలు స్వయంగా చాట్ లోని ప్రయోజనాలు అడిగి తెలుసుకున్నారు విద్యా విధానంలో విద్యార్థులకు టీచర్స్ ట్రైనింగ్ పిల్లల విద్యా కౌశలాలు మెరుగుపరచడానికి ప్రైమరీ టీచర్స్ తల్లిదండ్రుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు తల్లిదండ్రులు పిల్లలమెరుగైన విద్యాభ్యాసం చాలా బాగున్నాయని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ప్రైమరీ టీచర్ సహాయంతో యజమాన్యం కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులకు ఎల్ కేజి యూకేజీ కిన్డర్ గార్డెన్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు అనంతరం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం తద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు డిగ్రీలు మెడల్స్ ప్రధానం చేశారు పాఠశాల ప్రీపెయిడ్ టీచర్స్ పేరెంట్స్ ని సాధారణంగా ఆహ్వానించారు పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ సార్ మాట్లాడుతూ పిల్లలకు మొబైల్ ఫోన్ ఇవ్వడం వల్ల మానసికంగా శారీరకంగా కృంగిపోయి వ్యాధులు వస్తున్నాయని వాటినీ తల్లిదండ్రులు పిల్లలకు దూరంగా ఉంచాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్ , పబ్బ శంకర్ గౌడ్ సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేటీపీపీ రీజినల్ అధ్యక్షుడిగా సముద్రాల రాజు

-హనూతన రీజనల్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**గణపురం మార్చి 27 (తరంగాలు):** మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం అధ్యక్షులు పి. మాధవరావు ఆధ్వర్యంలో రీజనల్ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికలో కేటీపీ రీజినల్ అధ్యక్షుడిగా సముద్రాల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె రమేష్, కే రాజయ్య ,బి శంకర్ , సెక్రటరీగా సిహెచ్ అశోక్ అడిషనల్ సెక్రటరీగా జలపతిరావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన రీజనల్ కమిటీని కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్



,రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం.ఐలేష్ లకు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్ మాట్లాడుతూ... కేటీపీపీ లో నెలకొన్న సమస్యలను చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లగా చీఫ్ ఇంజనీర్ నూతనంగా ఎన్నికైన రీజనల్ కమిటికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కట్ల సదయ్య , జిల్లా సెక్రటరీ మల్లేశం , రాష్ట్ర కార్యదర్శి ఉమాదేవి, నూతనంగా ఎన్నిక కాబడిన రీజనల్ కమిటీ అధ్యక్షులు సముద్రాల. రాజు,,రీజనల్ సెక్రటరీ అశోక్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేష్,కోశాధికారిగా వేణుగోపాల్ రావు , కమిటీ సభ్యులు ఓ అండ్ ఎం ఆర్టీజన్,కార్మికులు పాల్గొన్నారు

# పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలి





-ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య
-ఘనంగా ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం తిప్పని కృష్ణమూర్తి పదవి విరమణ వేడుకలు

**గణపురం, మార్చి 27 (తరంగాలు):** పదవి విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవితం గడపాలని ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం ధర్మరావుపేటలో ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన తిప్పని కృష్ణమూర్తి గౌడ్ పదవి విరమణ వేడుకలు మండల కేంద్రంలోని నలంద ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఆ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తిగా కృష్ణమూర్తి నిలుస్తారని అన్నారు. ఇంతకాలం కష్టపడి పనిచేసిన ఆయన పదవీ విరమణ అనంతరం



కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాక్షించారు. సమావేశం అనంతరం వివిధ ఉపాధ్యాయ, సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు గ్రామ ప్రముఖులు కృష్ణమూర్తి గౌడ్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవి విరమణ కార్యక్రమంలో బాలాజీ రవి సభా కార్యక్రమాలు నిర్వహించగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రాథమిక పాఠశాల గణపురం ప్రధానోపాధ్యాయులు దూలం కుమార్ స్వామి గౌడ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి రిటైర్డ్ డాక్టర్ శ్యాంసుందర్ మాజీ ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ డి టీఎఫ్ బాధ్యులు వీరయ్య జెడ్పిహెచ్ఎస్ జంగేడు పీజీహెచ్ఎం అశోక్ , మామిండ్ల మల్లికార్జున గౌడ్, ఇమ్మడి వెంకన్న, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఎమ్మెల్యే మురళీ నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి .

**101 కొబ్బరికాయలు కొట్టి ముత్యాలమ్మగుడిలో పూజలు.**

**శంతన్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,రాష్ట్ర బీసీ నేత.**







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:**
మానుకోట ఎమ్మెల్యే డా. బి. మురళీ నాయక్ కు మంత్రిపదవి రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బీసీ నేత శంతన్ రామరాజు ఆకాంక్షించారు. స్థానిక ముత్యాలమ్మ గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే మురళీ నాయక్ కు చోటు కల్పించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశాడు. నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూలేని విధంగా అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి జనహృదయాలు గెలుచుకున్న గొప్పనాయకుడు మురళీ నాయక్ అని అన్నాడు. ఇలాంటి యువ నాయకునికి మంత్రిపదవి ఇస్తే మానుకోట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నాడు. మానుకోటలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై గత సంవత్సర కాలంగా అలుపెరుగని యుద్ధం చేస్తున్నాడని అన్నాడు. మురళీ నాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈ ప్రాంతం విద్యా, వైద్య, వ్యాపార, పర్యాటక కేంద్ర హబ్ గా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నాడు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మానుకోటకు మరిన్ని నిధులు రావాలన్నా, ఈప్రాంత బడుగు బలహీనవర్గాల్లో పురోగతి ఉండాలన్నా మురళీ నాయక్ కు మంత్రిపదవి రావాల్సిందే అని అన్నాడు. నిత్యం నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ తనప్రజల సంతోషం కోసం పాటుపడుతున్న గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే మురళి నాయక్ అని అన్నాడు. మానుకోట నడిబొడ్డున కొలువైవున్న ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో మానుకోటకు మంత్రిపదవి వరిస్తుందనే నమ్మకం మకుందని విశ్వాసం వ్యక్తంచేశాడు. ఇంకా ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్, సోమారపు వీరస్వామి, సిరిపురం వీరు, బంజెర వెంకట్ రెడ్డి, గోనె శ్యామ్, నరేష్ రెడ్డి, కోలా సత్యం, కొండి సాయికిరణ్ నేత, ఆల్వాల లాలయ్య, మల్లేష్, గుంజె హన్మంతు, గుగులోత్ చెక్రు, నారాయణ్ సింగ్ తో పాటు ఎమ్మెల్యే మురళీ నాయక్ అభిమానులు, ఫాలోవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



**-కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ గొడిశాల శ్రీనివాస్**

**వర్ధన్నపేట ప్రతినిధి,27మార్చి,తరంగాలు:**
విద్యార్థి దశలోనే ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ గొడిశాల శ్రీనివాస్ సూచించారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కాకతీయ పాఠశాలలో చదివిన సుంకరి హరీష్ ఇటీవల టిఎస్పిఎస్సి ప్రకటించిన ఫలితాలలో టీపీబిఓ టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సియర్ గా నియామకం అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గొడిశాల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే ఇష్టంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యకు మాత్రమే సాధ్యమని తెలిపారు.తమ పాఠశాల విద్యార్థిగా ఉన్నత స్థానానికి చేరుకోవటం తమకు చాలా గర్వకారణమన్నారు.తమ పాఠశాలలో నాలుగవ తరగతి వరకు చదివి తెలంగాణ రాష్ట్ర గురుకుల ప్రవేశ పరీక్ష ద్వారా నాగార్జున సాగర్ లో సీటు సాధించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఈ విధంగా ఎదగటానికి కాకతీయ పాఠశాల,ఉపాధ్యాయుల ప్రోత్సాహమే తన ఎదుగుదలకు కారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అతనికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ అనుకూల దోపిడీ పాలన వద్దు, శ్రామిక వర్గ పాలనే ముద్దు

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. అజయ్ సారధి రెడ్డి**






నేడు ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జిల్లా కౌన్సిల్ సమావేశం సమావేశం వీర భవన్ సిపిఐ జిల్లా కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. అజయ్ సారధి రెడ్డి, రేశపల్లి నవీన్ లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకే ఊడిగం చేస్తుందన్నారు ఈ కార్పొరేట్ పాలన పోవాలన్నారు కార్మిక వర్గ పాలన రావాలన్నారు దేశంలో మోడీ హయాంలో కార్మికులు తమయొక్క హక్కులను కోల్పోయారు అన్నారు కార్పొరేట్ సంస్థలు వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారన్నారు కార్పొరేట్ లందరికీ మోడీ అండ ఉందన్నారు కానీ కార్మికులకు ఒరిగిందేమీ లేదు అన్నారు, దేశంలో మోడీ పాలన అంతమొందించాలంటే కార్మిక వర్గం ఒకటవ్వాలన్నారు, కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలని అన్నారు రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కార్మికులకు అందించాల్సిన బెన్ఫిట్స్ అందించాలని కోరారు దేశంలో కార్మికు వర్గ పార్టీలు అధికారంలోకి రావాలని అన్నారు. కార్మికులు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని మోడీకి తెలుసని అన్నారు ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం కార్మికులను నా పాఠం తప్పదన్నారు.ఈ సమావేశంలో మంద శంకర్ చీర లక్ష్మీనరసమ్మ ఎల్లారీశ్వరి, బైసా స్వామి వెలుగు శ్రావణ్ పెరుగు కుమార్ రాంబాబు రమణ వెంకటకృష్ణ జగన్ కీసర సౌమ్యశ్రీ మెహమూద సైదులు చింతల ఉపేందర్ రాములు రమణ జానీ బూర్గుల శీను కొమ్ము యాకయ్య ఏస స్వామి, డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ..**






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:**
పామర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఐఐటి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన కోచింగ్ సెంటర్ లో చదువుతున్న పట్ల గౌతమ్ కేంద్ర నవోదయ ఎగ్జామ్ లో ర్యాంకు సాధించినందుకు గాను నేడు కోచింగ్ సెంటర్ లో డైరెక్టర్ లక్ష్మణ్ పామర్ ఆధ్వర్యంలో పట్ల గౌతమ్ కు అభినందన సభ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మానుకోట విద్యార్థులు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని కొనియాడారు పోటీ పరీక్షలలో మానుకోట విద్యార్థులు మంచి ప్రతిభ కనపరుస్తున్నారని తెలిపారు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఐఐటి సెంటర్ ఈ ప్రాంత విద్యార్థులను పోటీ పరీక్షలకు తీర్చిదిద్దడంలో ముందు వరుసలో ఉన్నదని కొనియాడారు, ఈ ప్రాంతంలో నవోదయ సైనిక్ మరియు ఇతర కాంపిటీషన్ ఎగ్జామ్స్ లలో విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏందిరా నవోదయలో ర్యాంకు సాధించిన పట్ల గౌతం ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మణ్ పామర్ ప్రిన్సిపాల్ అనూష పట్ల గౌతమ్ తల్లిదండ్రులు కృష్ణవేణి రవి, బానోతు రాంబాబు లావుడియా రమేష్ గుగులోతు భద్రాజి పూర్ణచందర్ పెరుగు కుమార్ డి రమేష్ పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తాం..

**నారాయణపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు చేపడుతున్న భూ సర్వే ను పరిశీలిస్తున్న జెసి వీర బ్రహ్మాచారి**





**కేసముద్రం, మార్చి 27, (తరంగాలు)**
అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తామని జెసి కె .వీర బ్రహ్మాచారి అన్నారు. గురువారం కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామంలో నిర్వహిస్తున్న భూ సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని,ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుందని రైతులు రెవిన్యూ చేపడుతున్న సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. రెవెన్యూ అధికారులు అన్నదాతలకు నష్టం జరగకుండా ఎంజాయ్ మెంట్ సర్వేను జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, ఎమ్మార్వో తాల్లూరి దామోదర్, డిఐలు ,ఏడీలు, సర్వేయర్లు, ఆర్ఐలు, జూనియర్ అసిస్టెంట్లు, మాజీ ఎంపిటిసి ధరావత్ రవి నాయక్, మాజీ సర్పంచ్ పందుల లక్ష్మీపతి, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా సంజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా మోటూరి రవి**





**నర్సంపేట మార్చి 27 తరంగాలు :**
నర్సంపేట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కోడిదల సంజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా మోటూరి రవి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కొమ్ము రమేష్ యాదవ్ పుట్టపాక రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కోర్టు ఆవరణంలో బార అసోసియేషన్ 2025-26 నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షుడిగా కోడిదెల సంజయ్ కుమార్ ఉప అధ్యక్షుడిగా కొంగరి రాజు ప్రధాన కార్యదర్శిగా మోటూరి రవి సహాయ కార్యదర్శి కాంసాని అశోక్ కోశాధికారి దాస్యం రంగనాథ స్వామి మెంబర్ లుగా బొడ్డుపల్లి అజయ్ తిరుమల్ చౌహాన్ ఎం ప్రభాకర్ ఎం ఎం కృష్ణ లు ఎన్నికయ్యారు.

# సామాజిక వర్గాలను మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు సారయ్య పందుల



**కేసముద్రం, మార్చి 27, (తరంగాలు)** మాదిగలను ముదిరాజులను తెలంగాణ మంత్రివర్గంలోకి తీసు కోవాలని తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ మరియు ముదిరాజ్ సామాజిక వర్గాలను మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ కాంగ్రెస్ జాతీయ నాయకులకు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఎందుకనగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను అదేవిధంగా ముదిరాజులను 10 సంవత్సరాల పాటు అనగదొక్కడం జరిగింది రాజకీయ వివక్షతకు గురి చేసింది వారిని ఆదరించవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు లేని యెడల వీరిని మతోన్మాద పార్టీ బిజెపి శక్తులు పావులగా మార్చుకునే వారి కుట్రలను గమనిస్తున్నాం బిజెపి పార్టీ 1996లో కాకినాడలో వర్గీకరణకు అనుకూలమని చెప్పి ఈ విషయాన్ని తుంగలో తొక్కింది మొన్నటి శాసనసభ ఎన్నికల ముందు క్యాబినెట్ సెక్రటరీ తో హడావిడిగా ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేసి ఇప్పటివరకు రిపోర్ట్ తెప్పించ లేదని ఆ కమిటీ ఇప్పటివరకు ఏ ఒక్క సారి కూడా సమావేశం కాలేదని అన్నారు. నిజానికి భారతీయ జనతా పార్టీ మాదిగల పట్ల ముదిరాజుల పట్ల ప్రేమ ఉంటే ఆ రెండు సామాజిక వర్గాల నుంచి కేంద్ర మంత్రులుగా చేయాలని ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పందుల సారయ్య డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజల సౌకర్యార్థం రైల్వే అండర్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..

### గొడిశాల వెంకన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.



**కేసముద్రం, మార్చి 27, (తరంగాలు)** గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని రైల్వే ఉపసేషన్ మాస్టర్,శివకుమార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ మూడవ రైల్వే లైన్ పనులలో భాగంగా రైల్వే అండర్ బ్రిడ్జిని మూసివేయడమైనది. అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వైపు రావాలన్నా ఇటు నుండి అటు పోవాలన్నా ప్రజలు, ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజల సౌకర్యార్థం ఇప్పుడున్న అండర్ బ్రిడ్జి పక్కనే నూతనంగా అండర్ బ్రిడ్జిని నిర్మించాలని ,లేనిచో రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. అదేవిధంగా గతంలో కేసముద్రం రైల్వే స్టేషన్ లో ఆల్టింగ్ ఉన్న రైళ్లను మళ్లీ కేసముద్రం రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్ జల్లే జయరాజు, వేల్పుగొండ సావిత్ర, గుగులోత్ కేశ్యా నాయక్, సోమారపు ఎల్లయ్య, బొల్లెద్దు పూలమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడండి

### ఎంపీ రవిచంద్రకు విద్యార్థి సంఘాల విజ్ఞప్తి



**ఢిల్లీ,27మార్చి, తరంగాలు:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు) భూములు అన్యాక్రాంతం కాకుండా పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిందిగా అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం నాయకుడు రాకేష్ దత్త రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన విలువైన భూములను ప్రైవేట్ వారికి కట్టబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని,అలా జరుగకుండా చూడాల్సిందిగా ఓబీసీ విద్యార్థి సంఘం యునివర్సిటీ ఇంచార్జ్ రాకేష్ దత్త ఢిల్లీలో గురువారం ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు.విద్యార్థులు,విశ్వవిద్యాలయ భవిష్యత్ అవసరాల కోసం ఉద్దేశించిన ఈ భూముల్ని కాపాడేందుకు తాము చేస్తున్న పోరాటానికి అండగా నిలబడుతూ పార్లమెంటులో ప్రస్తావించాల్సిందిగా రాకేష్ దత్త విజ్ఞప్తి చేశారు. ఎంపీ వద్దిరాజు వెంటనే స్పందిస్తూ ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తడం ద్వారా సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు.

# నకిలీ విలేకర్ల అరికట్టడమే “వర్కింగ్ జర్నలిస్ట్” లక్ష్యం

### కూసుమంచి “వర్కింగ్ జర్నలిస్ట్” లోగో ను ఆవిష్కరణలో సిఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు




**పాలేరు ఆర్సీ 27మార్చి(తరంగాలు)** నకిలీ జర్నలిస్టులను అరికట్టేందుకు వర్కింగ్ జర్నలిస్ట్ లోగో పని చేస్తుందని కూసుమంచి సీఐ సంజయ్ తెలిపారు.గురువారం కూసుమంచే వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి వారు “వర్కింగ్ జర్నలిస్ట్” లోగోను ఆవిష్కరించారు. ప్రస్తుతం వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులకు సంక్షేమ వెన్నుముకగా కూసుమంచి “వర్కింగ్ జర్నలిస్ట్” రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందాలని కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్, సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కూసుమంచిలో మంచి లక్ష్యంతో జర్నలిస్టులకు అత్యంత విలువైన సంక్షేమం అందించడానికి పెండ్ర అంజయ్య లాంటి సీనియర్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ కమిటీని ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు. జర్నలిస్టుల కోసం ఒక అసోసియేషన్ ఏర్పాటు కావడం కూసుమంచిలో ప్రారంభమైన అసోసియేషన్ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎవరు విలేకరు, ఎవరు నకిలీ విలేకరో అర్థం కావడం లేదని, ప్రజలందరు ఇబ్బందులు పడుతున్నారని కూసుమంచి ఎస్ఐ నాగరాజు అన్నారు. ఇలాంటి సమయంలో వర్కింగ్ జర్నలిస్ట్ పేరుతో లోగో ఓపెన్ చేసి, ఆ లోగోను మోటార్ సైకిళ్ళకు స్టిక్కరింగ్ చేయడం వల్ల పోలీసులకు, ప్రజలకు మంచి అభిప్రాయం కల్గుతుందని అన్నారు. ఫీల్డ్ పై పనిచేసే వారిని ఈ లోగో గుర్తింపునిస్తుందని అన్నారు. కూసుమంచి వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెండ్ర అంజయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టులు మీడియా అంటే తనకు ఆది నుంచి ఎంతో అభిమానమని, తన జీవితంలో అగ్రభాగం జర్నలిస్టులకు సంక్షేమం చేయడమే ప్రధాన లక్ష్యంగా మారిపోయిందన్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో లేని విధంగా అసోసియేషన్ నేరుగా అందరికీ తెలిసేలా సీఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యముతో మీడియాలో పనిచేసే వారందరికీ సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాట్లాడుతూ సమాజంలో నాల్గవ మూల స్తంభంగా ఉన్న మీడియాకి మంచి రోజులు రావాలంటే అన్ని వర్గాలు మీడియాను జర్నలిస్టులను గుర్తించాల్సి అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మండలంలో తిరిగే నకిలీ జర్నలిస్టులను, అనధికార ప్రెస్ వాహనాలను నియంత్రించాలని సిఐ కి వినతి పత్రం జర్నలిస్టులందరూ అందజేశారు. అనంతరం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సిఐని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకయ్య, కార్యదర్శులు గౌరవ అధ్యక్షుడు సారబుడ్ల గోవిందా రెడ్డి, గౌరవ సలహాదారులు పందిరి వెంకట్ రెడ్డి, వేముల జనార్ధన్ రావు, కోశాధికారి గరిణి నాగేశ్వరరావు, కార్యదర్శి జల్లెపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు శ్రీనివాస్, కొలికపొంగు సతీష్, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాస్ రావు, పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము వెంకటేష్, భూక్యా రాజేష్,సభ్యులు మాతంగి బార్గవ్, రాయబారపు రమేష్, మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:** ఏప్రిల్ 1వ తారీకున మహబూబాబాద్ లో జరుగు ఐ ఎఫ్ టి యు అనుబంధం రెండు భవన నిర్మాణం కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయాలని తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాదంశెట్టి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ బట్టు అంజయ్య భవన్ భవన నిర్మాణం కార్మిక సంఘాల నాయకులు ఎండి జబ్బర్, పులిగిల్ల బాలమల్లు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతు నిత్యం కార్మికులు గొవాలపై నిలబడి పని చెయ్యడం వలన మోకాళ్ళ నొప్పులు నడుం నొప్పులతో బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయాలని ప్రైవేటు సంస్థలు లకు అప్పగిచ్చోద్దు50సంవత్సరాల వయసు దాటిన నిర్మాణ కార్మికులకు నెలకు 6 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికుడు ప్రమాదంలో చనిపోతే ఇరవైఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అంగవైకల్యానికి గురైనట్లయితే పది లక్షలు ఇవ్వాలనిసహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని,పక్కా గృహాలు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్ శివ్వారపు శ్రీధర్ ఐఎఫ్టియు జిల్లా నాయకులు హలావత్ లింగ్యా, భూక్యా రాము , కట్ల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు. .......MD జబ్బార్ తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ ఇతర కార్మిక సంఘం.

# మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్




**కేసముద్రం,మార్చి 27, (తరంగాలు)** గతరెండు సంవత్సరాల కాలంలో గ్రామాల అభివృద్ధికి ఎన్నో లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాలను అభివృద్ధి చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచులు అయిన మేము తమ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని కార్యక్రమానికి వెళుతున్న తమని అక్రమంగా పోలీస్ స్టేషన్లో నిర్బంధించి అక్రమంగా అరెస్టు చేశారని తమ బిల్లులను చెల్లించకుండా అక్రమంగా అరెస్టులు చేయడం ఏంటని దన్న సరి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, అన్నారు. నిజాయితీగా గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయడం తమ తప్పుగా అనే విధంగా మా యొక్క బిల్లు ఇవ్వకుండా మా జీవితాలతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసమని గ్రామాభివృద్ధి కోసం అప్పులు చేసి అభివృద్ధి పనులు చేసామని చేశామని అప్పులు వడ్డీలు అప్పు ఎంతో వడ్డీ అంతా రాష్ట్రంలో అనేకమంది పెరిగిపోయాని దాంతో రాష్ట్రంలో అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు అన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఉంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న పలు గ్రామాల మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు అయిన, మాజీ సర్పంచ్ సుజాత హరీష్ నాయక్, గణారపు సరిత రమేష్, దార్ల రామ్మూర్తి, నీలం యాకయ్య, గంధసిరి స్వరూప సోమయ్య, హుస్సేన్ నాయక్, రాజు, తారా సింగ్, రమణ, శోభన్ బాబు, రవి, హరిచంద్, సారయ్య,ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్,తదితరులను పోలీస్ స్టేషన్లో అరెస్ట్ చేసి అనంతరం సొంత పూచి కత్తుపై విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

# టీజీ క్యాబ్ 24 వ సర్వ సభ్య సమావేశం






**-పాల్గొన్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**హైదరాబాద్,27మార్చి,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన 24 వ సర్వ సభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక లావాదేవీలపై, టర్నోవర్స్,జిల్లాలోని డిసిసిబి బ్యాంకుల పని తీరు మరియు పురోగతి పై, ఐటి రంగం,నెట్ వర్క్ పై,డిపాజిట్స్ ఎడ్యుకేషనల్ అవర్నెస్,ఆర్బీఐ,నాబార్డ్ సర్క్యులర్ల అమలుపై, వ్యవసాయ రుణాలు,రైతు రుణ మాఫీపై సమీక్ష నిర్వహించారు.అనంతరం టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరక్టర్ గా నూతనంగా నియమితులైన ఎడ్ల కృష్ణ రావు (వైకే రావు) ను రవీందర్ రావు బోర్డు డైరక్టర్లతో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గత కొన్నిరోజులుగా టీజీ క్యాబ్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలదంచిన గోపిని బోర్డు డైరెక్టర్లతో,బ్యాంక్ అధికారులతో కలిసి చైర్మన్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో డైరక్టర్లు,వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,కుంభం శ్రీనివాస్ రెడ్డి,చిట్టి దేవేందర్ రెడ్డి, అడ్డి బోజా రెడ్డి,మామిల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, దొండపాటి వేంకటేశ్వర రావు,కుంట రమేష్ రెడ్డి, ప్రొఫెషనల్ డైరక్టర్లు శ్రీనివాసులు, మెహనయ్య, నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్,టెస్కాబ్ సీజిఎం జ్యోతి,జీఎంలు సురేఖ,సుజాత,లత,బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# క్యూరింగ్ లేదు

# అధికారి పర్యవేక్షణ లేదు



**వర్ధన్నపేట,27మార్చి,తరంగాలు:** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుండి పర్వతగిరి బిటి రోడ్డు నిర్మాణం గత 6 నెలలుగా కొనసాగుతూనే ఉంది.అయితే అయిన పనులకు అధికారి పర్యవేక్షణ లేక కనీసం క్యూరింగ్ చేసి పని కూడా చెయ్యడం లేదు.గత వారం క్యూరింగ్ ఎందుకు చెయ్యలేదని ఏ.ఈ అభిలాష్ ను వివరణ కోరగా మోటార్లు రిపేర్ వచ్చాయని తెలిపాడు.రిపేర్ అయినవి క్యూరింగ్ చేస్తున్నామని తెలిపినప్పటికి గురువారం అటుగా వెళ్లగా కల్వర్టులకు క్యూరింగ్ చేయకపోగా 10:00 గంటలైనా కనీసం గుత్తేదారు, సూపర్వైజర్,అధికారి పర్యవేక్షణ కూడా



లేకపోవడం గమనార్హం.రోడ్డు పొడుగుతా ఉన్న రైతుల పొలాల్లో ఉన్నటువంటి సైపోన్స్ పగలకొడుతూ చేతికొచ్చిన పంటకు నీరందకుండా చేస్తున్నారని రైతులకు పంట నష్టం వచ్చేలా చేస్తున్నాడని అధికారి పర్యవేక్షణ లేకపోవడమే కారణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .స్థానికంగా ఉండి పనులను పర్యవేక్షించాల్సిన అధికారి కనీసం ఈ సమయానికి కూడా అధికారి పత్తాలేదని రైతులు తెలిపారు.

# ఆయిల్ పామ్ తోటలలో నల్ల కొమ్ము పురుగు (రైనోసిరస్ బీటిల్) నివారణ చర్యలు

**మహబూబాబాద్, జిల్లా బ్యూరో మార్చి.27 తరంగాలు:** గురువారం తొర్రూరు, దంతాలపల్లి, నర్సింహులపేట, నెల్లికుదురు, మహబూబాబాద్ మండలాలలోని పలు గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ అధికారి మరియు ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు పరిశీలించారు. ప్రస్తుతం తోటలకు నల్ల కొమ్ము పురుగు (రైనోసిరస్ బీటిల్) ఆశించే అవకాశం ఉన్నందున రైతులు నల్ల కొమ్ము పురుగు (రైనోసిరస్ బీటిల్) ఆశించకుండా తగు చర్యలు/జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నల్ల కొమ్ము పురుగు నివారణకు రైతులు తీసుకోవలసిన చర్యలు నల్ల కొమ్ము పురుగు నుండి ఎప్పటికప్పుడు మొక్కలను కాపాడుకోవాలని,లేత తోటల్లోని మొక్కలకు 20 గ్రాముల ఫోరేట్ గుళికలను మొవ్వ భాగంలో పెట్టాలని, కాపు కాసే తోటలలో లింగాకర్షక బుట్టలు వాడాలని, జీవ నియంత్రణ పద్దతులు పాటించి నివారించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో



రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చిటారు కొమ్మన మిఠాయి పొట్లం గా రేవంత్ రెడ్డి పాలన

**ఎంసిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య**




**కేసముద్రం, మార్చి 27, (తరంగాలు)** చిటారు కొమ్మన మిఠాయి పొట్లం మాదిరిగా రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని ఎంసిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య, అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్ లో కందుకూరి రమేష్, ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్రామ పార్టీ సమావేశానికి పానుగంటి నర్సయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా పానుగంటి నర్సయ్య,మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో వృద్ధాప్య పింఛన్లను రూ.4వేలకు చేస్తామని, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని, అర్హులైన అందరికీ ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, 2 లక్షలకు పైగా ఉన్న రుణాలను కూడా మాఫీ చేస్తామని హామీలను ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం రాష్ట్రంలో బడ్జెట్ లేదనే కారణాలు చూపుతూ ఈ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని, క్వింటాకు రూ.25 వేల చొప్పున ప్రభుత్వమే మిర్చి ఖరీదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ నుంచి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి, ఉల్లి ప్రతాప్, కీర్తి సదానందం, ఎండి మహబూబ్, ఉల్లి రాజేశ్వరరావు, లింభానాయక్, మంగ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రాయితీ కల్పించి ఆదుకోండి.

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



**హన్మకొండ ప్రతినిథి మార్చి 27 తరంగాలు** రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని పార్లమెంట్లో జర్నలిస్టుల పక్షాన మాట్లాడుతూ ఎంపీ రవిచంద్ర ప్రసంగించారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన సదస్సు

**పాల్గొన్న ట్రాఫిక్ ఎస్ఐ రామారావు**



**హన్మకొండ ప్రతినిథి మార్చి 27 తరంగాలు** ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు.న్యూ శాయంపేట శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఎస్సై రామారావు తో పాటు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై రామారావు మాట్లాడుతూ..,ప్రతి డ్రైవరు యూనిఫాం,లైసెన్సులను కలిగి ఉండవలెనని,అలాగే ప్రతి డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ సురేష్ , గుండు సత్యనారాయణ,లక్ష్మణ్, ప్రతాప్ ,సీనియర్ డ్రైవర్లు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి

**పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సంకాబద్రి నారాయణ**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27, (తరంగాలు)**
ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూరేషన్ మరియు అటెండెన్స్ సర్టిఫికెట్ వెంటనే చెల్లించాలని కలెక్టర్ సూపరిండెంట్ ని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ కొరగా మార్చ్ 31 లోగా తమ ఖాతాలో జమ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల శాఖ అధ్యక్షుడు భూక్యా రామోజీ నాయక్ మరియు యాస బాబురెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ అవుట్సోర్సింగ్ మెరిట్ జాబితా

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం మహబూబాబాద్ పత్రికా ప్రచురణ నిమిత్తము జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం ) పథకంలో భాగంగా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ పద్దతి లో నియ మించుటకు గతంలో నిలిపి వేయబడిన ఎం ఎల్ హెచ్ పి, యం హెచ్ యన్ స్టాఫ్ నర్స్, యన్ సి డి స్టాఫ్ నర్స్ పోస్ట్ లకు తేదీ 28.03.2025,(శుక్రవారం) రోజున ఫైనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పొందుపరుచబడును మరియు వెబ్ సైట్ (mahabubabad.telangana.gov.in) లో కూడా పొందపరచబడును, తేదీ:29-03-2025 రోజు నుండి 03.04.2025 వ తేది వరకు అబ్జెక్షన్ స్వీకరించబడునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురలీధర్ నేడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# వసతి గృహంలో మెనూ ప్రకారం ఆహారం అందించాలి





**మహబూబాబాద్, జిల్లా బ్యూరో మార్చి.27 తరంగాలు:**
వసతి గృహాలలో మెనూ ప్రకారం తాజా, నాణ్యమైన ఆహారం తో అందించడం తో పాటు, పదవ తరగతి లో 100 % ఉత్తీర్ణత సాధించాలని మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు.మరియన్న అన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం గురువారం నెల్లికుదురు మండలంలో వున్న అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు.తాజా కూరగాయలు, మంచి ఆహార పదార్థాలు ఇవ్వాలని అన్నారు. వసతి గృహాలలో పెరటి తోటల కూరగాయల పెంపకం (కిచెన్ గార్డెనింగ్) చేపట్టాలని కోరారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, 100% ఉత్తీర్ణత సాధించే విధంగా సకల చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భన లో స్థానిక తహసీల్దార్ కె.రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోచింగ్ క్యాంప్ నిర్వహణకు 5000 రూపాయలు బియ్యం డొనేట్ చేసిన ఎస్సై రాజేష్ రెడ్డి




**చెన్నారావుపేట మార్చి 27 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సై రాజేష్ రెడ్డి గీసుగొండలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర పురుషుల మరియు మహిళాల కోకో జట్లకు కోచింగ్ క్యాంప్ నిర్వహణ గురించి 5000 రూపాయలు మరియు 1 క్వి0టా బియ్యం డొనేట్ చేసిన నా స్టూడెంట్ కోకో మరియు వాలీబాల్ యూనివర్సిటీ ప్లేయర్ రాజేష్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ తెలంగాణ కోకో అసోసియేషన్ తరపున కోట రాంబాబు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో ముందుకు నడిపించాలని ఎస్సై రాజేష్ రెడ్డి ని కోరారు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

# అక్రమ వెంచర్ పై చర్యలకు కమిషనర్ వెనకడుగు





**తొర్రూరు మార్చి 27 తరంగాలు న్యూస్**
పట్టణ కేంద్రంలో అక్రమ వెంచర్లు గత కొంతకాలంగా, రియాల్టర్లు ఏదేచగా ప్లాట్లను అమ్మకాలు చేస్తున్నారు. ఈ అక్రమ వెంచర్లకు అనుమతులు లేకున్నా, ప్లాట్లు చేసి అమ్మకాలు జరుపుకోవడం జరిగింది. గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సర్వినగర్ ప్రాంతంలో ఎలాంటి నోటీసులు లేకుండా ఆ పట్టాభూమికి సంబంధించిన రైతులు గోడను నిర్మించుకోగా కమిషనర్ కూల్చిన ఘటన జరిగింది. దాని వెనుక భాగంలో ఉన్న సర్వే నెంబరు 60, 62 లో ఓ రియాల్టర్ కు సంబంధించిన అక్రమ వెంచర్ ఉన్నప్పటికీ ఆ వెంచర్ పై చర్యలు తీసుకోకుండా అందులో రెండు మూడు రాళ్లు మాత్రమే తొలగించి, కొత్త నాటకానికి కమిషనర్ తెరలేపడంతో చర్చనీయాంశంగా మారింది. ఆ అక్రమ వెంచర్లో రాళ్లు తొలగించకుండా రియాల్టారుకు కొమ్ము కాయడంతో పాటు.. రైతులకు సంబంధించిన భూమిలో వారు నిర్మించుకున్న గోడను కమిషనర్ తొలగించిన తీరుపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రియాల్టర్, కమిషనర్ ను సైతం బుట్టలో వేసుకున్నాడని వదంతులు వినిపిస్తున్నాయి. రియాల్టర్ల రీల్ దందాకు, కమిషనర్ కథానాయకుడిగా కనిపించడం విశేషం. ఒక అక్రమ వెంచర్లు వేసే రియాల్టర్ ఫోన్ చేసి కంప్లైంట్ చేస్తే రైతులకు సంబంధించిన గోడను కూల్చివేయడం కమిషనర్ కు సరికాదని వాపోతున్నారు. అక్రమ వెంచర్ల దందాకు అధికారులు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని.. ఇలాంటి రియాల్టర్ల నయా దందాకు కమిషనర్ సహకరించడం పై జిల్లా కలెక్టర్ స్పందించి రియాల్టర్ల అక్రమ వెంచర్ల వ్యవహారంపై వారికి కొమ్ముకాస్తున్న కమిషనర్ పై, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొని ప్లాట్ల కొనుగోలుదారులకు న్యాయం చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

**అక్రమ వెంచర్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం.**
**-తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్.**

ఈ అంశంపై విలేకరులు చరవాణి ద్వారా మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా సర్వినగర్ అక్రమ వెంచర్లకు ఎవరికి ఎలాంటి అనుమతులు లేవని, రైతులు నిర్మించుకున్న గోడకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, పక్కనే ఉన్న రియాల్టర్ అక్రమ వెంచర్ పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించగా.. వెంచర్ నిర్వాహకునికి రేపు నోటీసులు ఇచ్చి రాళ్లను పూర్తిగా తొలగించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం కోసమేరుపు.. కమిషనర్ ఈ రకంగా మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తుంది.

# రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో ఎంపీ రవిచంద్ర భేటీ



**న్యూ ఢిల్లీ,27మార్చి,తరంగాలు:**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో బైపాస్ రోడ్డుకు సమీపాన ప్రతిపాదిత రైలుమార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు. ఎంపీ రవిచంద్ర గురువారం మధ్యాహ్నం మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిశారు.శ్రీరాజరాజేశ్వర స్వామి కొలువైన వేములవాడ క్షేత్రం ప్రతినిత్యం వేలాదిమంది భక్తుల రాకపోకలతో దినదినాభివృద్ధి చెందుతుండడంతో పట్టణాభివృద్ధి సంస్థ కూడా ఏర్పాటైందని ఎంపీ రవిచంద్ర మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.దైవ దర్శనం కోసం వచ్చే భక్తులు రోజురోజుకు పెరుగుతుండడం,పట్టణం విస్తరిస్తుండడం,మరింత అభివృద్ధి చెందుతున్నందున మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కొత్తగా రైల్వే లైన్,స్టేషన్, బస్టాండుల నిర్మాణాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు.ఇందుకుగానుఏటా మూడు పంటలు పండే విలువైన భూములను 10 ఏండ్ల కిందటే అధికారులు సేకరించారని రైల్వే మంత్రి వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వివరించారు.అయితే, ఇప్పటిదాకా అక్కడ ఎటువంటి పనులు మొదలు కాలేదని,పంటలు వేయలేక,విక్రయవిక్రయాలు లేక 300 రైతు కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతుండడాన్ని ఎంపీ వద్దిరాజు మంత్రి వైష్ణవ్ దృష్టికి తెచ్చారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం గుడికి సమీపాన ఉన్న చెరువు పక్క భూములను గతంలో ప్రభుత్వం సేకరించి ఎకరాకు 94లక్షల చొప్పున పరిహారంగా చెల్లిందని రైల్వే మంత్రికి సమర్పించిన వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడను సందర్శించిన సందర్భంలో భూములు కోల్పోయిన వారికి గతంలో కంటే మూడు రెట్లు పెంచి నష్టపరిహారం అందిస్తామన్న హామీ కార్యరూపం దాల్చకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి వైష్ణవ్ కు చెప్పారు.ఈ భూముల ప్రస్తుత మార్కెట్ ధర ఎకరాకు 3 కోట్లు ఉందని,ఆ విధంగా నష్ట పరిహారం అందించి న్యాయం చేయాల్సిందిగా బాధిత రైతుల పక్షాన ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర సమర్పించిన వినతిపత్రాన్ని మంత్రి వైష్ణవ్ సావధానంగా చదివి రైతులకు న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# 25 టైమ్స్ పెనాలిటీ వెంటనే రద్దు చెయ్యాలి - రెంటాల కేశవరెడ్డి

**సానుకూలంగా స్పందించిన మేయర్ గుండు సుధారాణి**



**హన్మకొండ ప్రతినిధి తరంగాలు మార్చి 27**
సెల్ఫ్ అసెస్మెంట్ లో తొర్లిన తప్పుల వలన వేసిన 25 టైమ్స్ పెనాల్టీ వెంటనే రద్దు చెయ్యాలని ట్రై సిటీస్ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి అన్నారు.సెల్ఫ్ అసెస్మెంట్ లో తొర్లిన తప్పుల వలన కొన్ని అపార్ట్మెంట్ లో ఉన్న ఫ్లాట్స్ కి ఏలాంటి పొరపాట్లు లేకున్నా 25 టైమ్స్ పెనాల్టీ వేయడం వలన 5000/ కట్టాల్సిన ఇయర్లీ టాక్సీ 125000/ పెనాల్టీ వేయడం వలన వరంగల్ కార్పొరేషన్ లో 29 కోట్ల పెనాల్టీ పెండింగ్ ఉంది.ఈ పెనాలిటీని రద్దు చేయకుండా రెగ్యులరుగా కట్టాలిసిన టాక్సీ సిస్టం తీసుకోవడం లేదు అందుకు కోట్ల రూపాయల ఆదాయం ఆగిపోతుంది.మన కార్పొరేషన్ గతంలో పెనాల్టీ రద్దు చేయాలని ప్రభుత్వం కు తీర్మానం చేసి పంపడం జరిగింది.గత అసెంబ్లీ లో స్థానిక శాసన సబ్బులు రాజేందర్ రెడ్డి పెనాలిటీ రద్దు పై అపార్ట్మెంట్ వాసుల పక్షాన మాట్లాడి ముఖ్యమంత్రి కి వినతి పత్రం అపార్ట్మెంట్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ఇచ్చారు.అయినప్పటికీ మార్చి సందర్భంగా మళ్ళీ పెనాలిటీ కట్టాలని కార్పొరేషన్ నుండి నోటీసు ఇస్తున్న సందర్భంగా మేయర్ గుండు సుధారాణి నికలసి నోటీసు ఆపాలని పెనాలిటీని పక్కన పెట్టి రెగ్యులర్ టాక్సీ కలెక్షన్ చెయ్యాలని కోరడం జరిగినది.90% (ఓ టి ఎస్)వన్ టైం సెటిల్ మెంట్ లో కూడ పెనాలిటీ ఉన్న వారికి అవకాశం కలిపించాలని కోరారు.దీనికి మేయర్ సానుకూలంగా స్పందించి త్వరలో ప్రభుత్వం నుండి అనకూలంగా ఆదేశాలు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో ట్రై సిటీస్ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి తో పాటు ద్వారక సాయి అపార్ట్మెంట్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,లక్ష్మి నిలయం వికాస్ నగర్ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బచ్చు ఆనందం జిల్లా పద్మశాలి అధ్యక్షులు,బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యకులు, ఒడనాల నరేందర్,రాష్ట్ర పద్మశాలి అసోసియేషన్ ఉపాధ్యకులు అపార్ట్మెంట్ నాయకులు మారినేని వేణుగోపాల్ రావు మేయర్ గుండు సుధారాణి ని కలిసిన వారి లో ఉన్నారు

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు. .

**-రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్.**
**-పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు.**
**-స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి.**
**-నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి.**
**-సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి.**
**-సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:**
గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ , అదనపు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు.ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సదరం పెన్షన్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిద్ధం, తదితర అంశాలపై సంబధిత అధికారులతో కలిసి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ కృష్ణవేణి, డిఈఓ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, ఏపిడి జయశ్రీ, నలిని సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో బీసీలకు 42 % మంత్రి పదవులను కేటాయించాలి

**త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు బీసీలకు అవకాశం కల్పించాలి**
**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్**

**హన్మకొండ ప్రతినిధి మార్చి 27 తరంగాలు**
విద్యా,ఉద్యోగ,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో కూడా 42 శాతం వర్తింపచేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లుగానే మంత్రివర్గ విస్తరణలో సైతం బీసీల జనాభా ప్రాతిపదికన మంత్రి



పదవులను కేటాయించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో బీసీలు 56 శాతం ఉంటే.. బీసీలకు గత మంత్రివర్గ విస్తరణలో ఇద్దరికి మాత్రమే అవకాశం కల్పించి, 5శాతం ఉన్న రెడ్లకు మాత్రం నలుగురికి అవకాశం కల్పించారన్నారు. ప్రస్తుతం చేపట్టబోయే నాలుగు మంత్రివర్గ విస్తరణలో మళ్లీ రెడ్లకు రెండు, బీసీలకు కేవలం ఒక్కటి మాత్రమే కేటాయిస్తామని లీకులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వేణుగోపాల్ గౌడ్ ప్రశ్నించారు. త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో బీసీలకు ముగ్గురికి అవకాశం కల్పించి బీసీల పైన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

## రెండు మసీదుల కమిటీల సమావేశం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:**
మహబూబాబాద్ లోని మస్జిదే మహబూబియా దగ్గర మహబూబాబాద్ పట్టణానికి సంబంధించిన అన్ని మసీదుల పెద్దలు మరియు రెండు ఈద్గా కమిటీల పెద్దలు ఇస్లాహే మాషేరా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఈద్-ఉల్-ఫితర్ నమాజు మహబూబాబాద్ పట్టణంలోని పాత బజార్లోని ఈద్గాలో ఉదయం తొమ్మిది గంటలకు కొత్త బజార్లోని ఈద్గాలో తొమ్మిది గంటల 30 నిమిషాలకు ఈద్ ఉల్ ఫితర్ నమాజ్ చదవాలని నిర్ణయించడం జరిగింది. మహబూబాబాద్ పట్టణములు ఈ రెండు ఈర్గాలలోనే ఈద్ నమాజు చదవబడును ఈసారి స్థానిక మసీదులలో నమాజ్ చదివే అవకాశం లేదు అని తెలియపరచడం జరిగింది. కావున ప్రజలందరూ గమనించి ఈ రెండు ఈద్గాలకు సమయానికి వచ్చి సమయపాలన పాటించాల్సిందిగా కమిటీ పెద్దలందరూ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలోఇస్లాహే మాషేర కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్ మరియు పాత బజార్ ఈద్గా అధ్యక్షులు ఎండి అసద్ అలీ ఖాన్ కొత్త బజార్ ఈద్గా అధ్యక్షులు ఎండి ఇబ్రహీం అలీ మరియు మస్జిదే బహబూబియా బాధ్యులు ఎండి ఇస్మాయిల్ నాయక్ రహీం నూర్ మస్జిద్ బాధ్యులు మస్జిదే గౌసియా బాధ్యులు ఎండి ఫారీద్ అస్లాం ఖలీల్ మరియు అమీర్ మస్జిదే ఉమర్ ఫరూక్ కమిటీ బాధ్యులు ఖాలీల్ జకీర్ హుస్సేన్ సాబీర్ మస్జిదే దీని దర్స్ గా కంకర బోర్డ్ కమిటీ బాధ్యులు సయ్యద్ అహ్మద్.అస్లాం అప్సర్ ముబీన్ గార్ల తో పాటు ముస్లిం పెద్దలు షకీల్ ఫజల్ నజీర్ వాహెడ్ ఎండి అమీర్ ఖాన్ యూసుఫ్ శంశుద్దిన్ ఖాలీద్ దస్తగిర్ గార్లు పాల్గొనడం జరిగింది.

## చెన్నారావు పేట మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాలపై సమాచారం కోరిన

**దాసరి రాము పటేల్**
**సమాచార సాధన కమిటీ జిల్లా ఉప అధ్యక్షులు**

**చెన్నారావుపేట మార్చి 27 (తరంగాలు)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లో ని వివిధ గ్రామాలలో మహిళా సంఘాలలో జరుగుతున్న అక్రమాలను బయటికి తీయడం కోసం, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రజల ను వారి భారీ నుండి కాపాడడం కోసం డి ఆర్ డి ఓ వరంగల్, ను సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సెక్షన్ 6(1) అనుసరించి,సెక్షన్ 4(4 ) సెక్షన్ 2%ఱ% ప్రకారం కోరడమైనది, కోరిన అంశాలు,సబ్సిడీ యంత్రాల గురించి, గ్రామంలో మంజూరైన పావలా వడ్డీ రుణాల గురించి, శ్రీనిధి నిధులగురించి , 2020 నుండి మండలం లోని గ్రామంలో మంజూరైన నిధుల వివరాలు, గ్రామంలో ఇన్సూరెన్స్ ఎంతమందికి అందించారు క్లైమైన వివరాలు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం కోరడమైనది

## సేంద్రియ ఎరువుల పై రైతులకు అవగాహన.

**అన్నదాతలకు అండగా సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు అధిక దిగుబడి**
**సిపిఎఫ్ సంస్థ**



**చెన్నారావుపేట మార్చి 27 (తరంగాలు)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం తూపనగడ్డ తండా గ్రామంలో సెంట్రల్ ఫర్ పీపుల్ ఫారెస్ట్ సమస్త ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎదుగులపై అవగాహన సదస్సు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ . సంతోష్. సౌందర్య ఉమెన్ ట్రైనర్ (చాలా గొప్ప సంస్థ రైతు సోదరులకుపీఎం ఈజీపీ. పీఎం ఎం వై మహిళ హాట్. హాట్. సుయ్. పీఎం ఎంవివై మహిళలకు ఎంతో ఉప్పు ఉపయోగకరమైన ట్రైనింగ్ మహిళలకు సరైనవేతనాలు గురించి అవగాహన కల్పిస్తూగత 2 సంవత్సరాలుగా నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ అధిక దిగుబడులు సాధించే కృషి చేస్తున్నారని తెలిపారు. పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యంఅవుతున్నాయని పేర్కొన్నారు మరియు రసాయన ఎరువులు వాడడం వల్ల క్రమం క్రమంగా భూమిలో భూసారం తగ్గిపోతున్నది పంట దిగుబడి కూడా తగ్గిపోతున్నది సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులు తగ్గించుకోవచ్చు అన్నారు మొక్కలకు కావాల్సిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి అని రైతులకు తెలిపారు మొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్ కింగ్ గేమ్కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్, ఈ కార్యక్రమంలో సౌందర్య ఉమెన్ ట్రీనర్ అగ్రనమిస్ట్ సందీప్. ఎఫ్ ఎఫ్ జాటోత్ స్వరూప బిర్రు రమేష్ గణేష్. రాజు పాల్గొన్నారు

తరంగాలు Tharangalu Daily News Paper

# ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పదవి విరమణ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:**
తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా శ్రీమతి సత్యవతి రాథోడ్ పదవీకాలం పూర్తయిన సందర్భంగా శాసన మండలి లో జరిగిన సన్మాన కార్యక్రమంలో గౌరవ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ శ్రీమతి సత్యవతి రాథోడ్ గారిని ఘనంగా సన్మానించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి, ఈ యొక్క సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి,డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్,మండలి ప్రతిపక్ష నాయకులు మధుసూదనాచారి,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సహచర ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైగా బాధ్యతలు స్వీకారం.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:**
చిన్న గూడూరు ఎస్సై ప్రవీణ్ బాధ్యతలు చేపట్టి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ కు ఘనంగా వీడ్కోలు.

**హరిపిరాల హైస్కూల్లో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం.**



**తొర్రూరు మార్చి 27 తరంగాలు:**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని హరిపిరాల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు బోధిస్తున్న తండాల చంద్ర ప్రకాష్ గౌడ్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణంలో హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ – శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు చంద్ర ప్రకాష్ తన సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. తెలుగు మాస్టర్ చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం చంద్ర ప్రకాష్– శోభారాణి దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. రవి, సుధాకరా చారి, మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్ కుమార్, శంకర్, సంపత్, రవీందర్, తస్లీమా మహేందర్, ఆంజనేయులు, పిడి రాజు, రవి, మౌనిక, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు






**-సిపిఎం చేపట్టిన సర్వేలో పలు సమస్యల వెల్లడి**
**రైతాంగ పోరాటాల ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం**
**పథకాల అమలు, రైతు సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్**

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 27,(తరంగాలు):**
రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలని, రైతాంగ పోరాటాల ద్వారానే రైతుల సమస్యలు, వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. రామాలయం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి గురువారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, మండలంలో ఉన్న గ్రామాల్లో పేరుకుపోయిన పలు సమస్యలు, రైతులకు ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని తాసిల్దార్ శంకరయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. మాట్లాడుతూ దేశంలో నూటికి 70 శాతం మంది రైతులు వ్యవసాయ మీద ఆధారపడే ఉన్నారు. వారికి సరియైన సదుపాయాలు కల్పించకపోవడంతో పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల్లో వ్యవసాయ రంగానికి సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే, మోడీ ప్రభుత్వం మాత్రం సబ్సిడీలు ఇవ్వకుండా అంబానీ, ఆదానిలాంటి కార్పొరేట్ సంస్థలకు వస్తావా పలుకుతున్నారని, వేలాది ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు దారా దస్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం సాగునీటి కోసం ఏ ఒక్క ప్రాజెక్టును కూడా సంపూర్ణంగా నిర్మించలేకపోయానీ ఎద్దేవ్య చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ సంపూర్ణంగా చేయకుండా రుణమాఫీ పూర్తి అయిందని అసెంబ్లీలో ప్రకటించడం మోసపూరిత చర్య అని అన్నారు. ఎన్నికల సందర్భంగా రైతులకు బ్యాంకులో ఎంత అప్పు ఉన్న రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని. ఇప్పటివరకు రెండు లక్షల రూపాయల పైన రైతులకు రుణమాఫీ చేయడం లేదని విమర్శించారు. తెలంగాణలోనే జనగామ జిల్లాలో జాఫర్గడ్ మండలంలో భూగర్భ జలాలు అట్టడిగి రైతుల పంటలు పూర్తిగా ఎండిపోవడం జరిగింది. ప్రతి పంటకు ఎకరానికి నష్టపరిహారం 50,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. ఆరు గ్యారెంటీల పథక అమలుపైన, స్థానిక సమస్యల పైన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, వరంగల్ డిక్లరేషన్ లో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి గద్దెనెక్కి ఏడాదిన్నర నడుస్తున్న సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వివరించడం ప్రభుత్వ అసమర్ధతకు అర్థం పడుతుందన్నారు.
ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను పూర్తిగా సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదల ఓటుతో గెలిచిన ఎంపీలు ప్రజా సమస్యలు పార్లమెంటులో లేవనెత్తడం లేదని తీవ్రంగా మండిపడ్డారు. పార్లమెంట్ సభ్యులు జీతాలు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ పేదల సమస్యలపై పరిష్కరించడంలో లేదని ఆందోళన చెందారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నేడు వందల మందితో జరిగిన ధర్నా, భవిష్యత్తులో వేల మందితో జరిపేందుకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరంతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ శంకరయ్యకు అందజేయగా, అందించిన తాసిల్దార్ తన పరిధిలో సమస్యలను పరిష్కరిస్తా, సమస్యలన్నీ రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, రాపర్తి రజిత, నల్ల తీగల శ్రీనివాస్ , నక్క యాకయ్య, ముక్కెర రాజు, అజయ్, రాములు, రమేష్, రాజు, నరేష్, వెంకటమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కుల సాధనకై

**-మార్చి 29న చలో మానుకోట విజయవంతం చేయండి.**
**-లంబాడి సామాజిక వర్గ ఎమ్మెల్యేకు క్యాబినెట్ మంత్రి పదవి ఇవ్వాలి.**
**బోడ రమేష్ నాయక్.**
**-లంబాడి హక్కుల పోరాట సమితి. జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్.**
**తేజావత్ వాసు నాయక్**
**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.**
**బోడ రమేష్ నాయక్**
**-లంబాడి హక్కుల పోరాట సమితిడోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షులు.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 27 తరంగాలు:**
డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని మాకుల తండా లో జరిగిన సమావేశంలో ఈనెల 29 న మానుకోటలో ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే చలో మానుకోట సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉన్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం 350 కోట్లు కేటాయించారు కానీ ఇప్పటివరకు ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను గుర్తించి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి తండాల, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియం ను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ నాయక్, హతిరం నాయక్, ప్రకాష్ నాయక్, రవి నాయక్, బాల నాయక్, నరేష్ నాయక్ ,ఉజ్వల్ నాయక్ ,సామ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

**బల్కంపేట మార్చి 27 తరంగాలు:**
బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు ఫిబ్రవరి 10 2025 నుంచి మార్చి 27 2025 వరకు హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని గురువారం లెక్కించారు ఈ విషయమై దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి కృష్ణ మాట్లాడుతూ అన్నదానం హుండీ రు 2,17,345లు మరియు సాధారణ హుండీ రు 47,03,581లు మొత్తం రూ 49,20,926లు వచ్చాయన్నారు అలాగే విదేశీ కరెన్సీలో యూఎస్ డాలర్స్ 34, కెనడా డాలర్స్ 05, యూరోస్ 05, దిర్హమ్స్ 10, వచ్చాయని వెల్లడించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కె సాయిబాబాగౌడ్ అమీర్పేట్ కనదుర్గ ఆలయ ఈవో అంబుజా భక్తులు ఎస్సార్ నగర్ బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు పాల్గొన్నారు




# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## 25వేల కిలోమీటర్ల మేర ఫోర్‌లైన్ రోడ్ల విస్తరణ




**న్యూఢిల్లీ మార్చి 27 తరంగాలు**
దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.

# దంచికొడుతున్న ఎండలు



**హైదరాబాద్, మార్చి 27 తరంగాలు**
తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# త్వరలో భారత పర్యటనకు పుతిన్..

## వెల్లడించిన క్రెమ్లిన్



**రష్యా మార్చి 27 తరంగాలు**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. గతేడాది మాస్కో పర్యటన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు.. పుతిన్ భారత పర్యటనకు వస్తున్నారు. ఈ మేరకు రష్యా రాయబార కార్యాలయం ఈ విషయాన్ని గురువారం అధికారికంగా ప్రకటించింది.పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. మోదీ ఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. గతేడాది మోదీ మాస్కోలో పర్యటించారు.. ఇప్పుడు మా వంతు’ అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ వెల్లడించారు. అయితే, పుతిన్ పర్యటనకు సంబంధించి కచ్చితమైన తేదీలను మాత్రం ఆయన వెల్లడించలేదు. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలయ్యాక పుతిన్ భారత్‌లో పర్యటించనుండడం ఇదే తొలిసారి కానున్నది. ఈ పర్యటన పుతిన్‌కు ఎంతో కీలకం కానున్నది. వాస్తవానికి రష్యా, భారత్ మధ్య ఓ ఒప్పందం జరిగింది. దాని ప్రకారం అగ్రనేతలు సంవత్సరంలో ఒకసారి ఒకరి దేశంలో మరొకరు సంప్రదించాల్సి ఉంది. ఈ క్రమంలో గతేడాది భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాస్కోలో పర్యటించిన విషయం తెలిసిందే. ప్రధాని తన పర్యటనలో పుతిన్‌ను భారత్‌కు ఇన్వైట్ చేశారు. మోదీ ఆహ్వానం మేరకు ఇప్పుడు పుతిన్ భారత పర్యటనకు రానున్నారు.

# వచ్చే ఏడాది డిసెంబర్‌లో గా దేవాదుల పూర్తి

## దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు



**వరంగల్ మార్చి 27 తరంగాలు**
వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి స్విచ్ ఆన్ చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు మంత్రులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ప్రజలకు మాటిస్తున్నాం.. 2026 డిసెంబర్ లోగా దేవాదుల ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇందులో మూడవ ఫేస్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను ఇవాళ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని తెలిపారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా ఇందిరమ్మ ప్రభుత్వం అందరి సంక్షేమ కోసం పని చేస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్టార్ట్ అయిన దేవాదుల పనులు ఇప్పుడు అదే ప్రభుత్వంలో పూర్తి అవుతున్నాయన్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌లోని దేవన్నపేట మోటారును ప్రారంభించామని.. దీని ద్వారా 600 నుంచి 650 క్యూసెక్కుల నీళ్లు ధర్మసాగర్‌కు చేరుతాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒక మోటార్ ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడి నుంచి గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి చేరుకున్నాయి. అనంతరం అక్కడ ఇద్దరు మంత్రులు పూజలు నిర్వహించారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# స్పీకర్ అనుమతి లేకుండా నిరసనలేంటి?


- -హరీశ్‌రావు సభలో సెల్‌ఫోన్‌తో ఫొటోలు తీయడం సభా ఉల్లంఘనే
- సోషల్‌మీడియాలో సభపై అసత్య ప్రచారాలు చేయించడమేంటి?
- బీఆర్‌ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోండి : విప్ ఆది శ్రీనివాస్
- పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



**హైదరాబాద్ మార్చి 27 తరంగాలు**
స్పీకర్ అనుమతి లేకుండా బీఆర్ఎస్ సభ్యులు సభలోనూ, శాసనసభ లాబీలు, ఆవరణలోనూ నినాదాలు చేయడం, నిరసన తెలపడం సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సభలో సభ్యుడై ఉండ సభ జరుగుతుంటే బుధవారం రాత్రి బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు సెల్‌ఫోన్ ద్వారా ఫొటోలు తీయడాన్ని తప్పుబట్టారు. సభలో ఫొటోలు తీయడం నిషేధం అని తెలిసీ ఫొటోలు తీయడమేంటని నిలదీశారు. లాబీల్లో నినాదాలు చేసిన, శాసనసభ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలిపిన ఫొటోలు బయటి ప్రపంచానికి విడుదల చేయడం, సభపై అసత్యప్రచారాలు చేయించడం దుర్మార్గమన్నారు. సోషల్‌మీడియా ద్వారా ప్రచారం చేయడం, ఎస్టేట్ గ్రూపులో ఫొటోలు వేయడం సభా సాంప్రదాయాల ఉల్లంఘన కిందకు వస్తుందని చెప్పారు. సభలో ఫొటోలు తీయడమేంటి? చైర్ అంటే గౌరవం లేదా? సీఎం అంటే గౌరవం లేదా? అని నిలదీశారు. మాట్లాడే ప్రతిసారీ హరీశ్‌రావు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హరీశ్‌రావు ప్రతి దానిపైనా అబద్ధాలే మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి పదం వాడొచ్చోలేదోగానీ వారిపై కొరడా ఝులిపించాలని కోరుతున్నానన్నారు. బీఆర్ఎస్ సభ్యులకు స్పీకర్ తగిన సమయం ఇస్తున్నారనీ, మళ్లీ ఇతర సభ్యులు మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంట్లు ఏంటని అడిగారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. సభా కార్యక్రమాలకు విరుద్ధంగా అలాంటి కార్యక్రమాలు చేయడం సరిగాదన్నారు.

# నేటి నుంచి ఉక్కు కాంట్రాక్టు కార్మికుల సమ్మె

## స్టీల్‌ప్లాంట్ యాజమాన్యంతో చర్చలు విఫలం




**ఉక్కునగరం మార్చి 27 తరంగాలు**
ఉక్కు యాజమాన్యం, అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నడుమ చర్చలు విఫలమయ్యాయి. ‘ఎట్టి పరిస్థితిల్లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు తప్పదు’ అని ఉక్కు యాజమాన్యం చెప్పడంతో తుదకు శుక్రవారం నుంచి కార్మికులు సమ్మెకు దిగక తప్పలేదు. అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు గురువారం రాత్రి 9:30 వరకూ చర్చలు జరిపినప్పటికీ ఎలాంటి ప్రయోజనమూ లేకపోవడంతో కార్మికులు ‘సమ్మె’ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల తొలగించిన 248 మంది కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, మెడికల్ టెస్ట్‌ల పేరిట తొలగింపులు ఆపాలని కార్మికులు కోరుతున్నారు. అదే విషయాన్ని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరడంతో యాజమాన్యం తొలుత సమయం కోరింది. చివరకు పై నుంచి ఒత్తిడి మేరకు రాసి ఇవ్వలేమని చెప్పడంతో చర్చలు విఫలమయ్యాయి. 30 శాతం, 20 శాతం కాంట్రాక్టు లేబర్ తొలగింపును ఆపాలని కోరినప్పటికీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నెల 11న రీజనల్ లేబర్ కమిషనర్‌తో జరిగిన చర్చలను సైతం యాజమాన్యం తుంగలో తొక్కింది. తమ డిమాండ్స్‌కు ఒప్పుకుంటే సమ్మెను విరమించు కుంటామన్న మాటలను సైతం యాజమాన్యం పట్టించుకోలేదు. దీంతో శుక్రవారం నుంచి సమ్మెకు దిగుతున్నామని, ప్రతి కార్మికుడూ పాల్గొనాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. సమ్మెలో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్టీల్ హెచ్ఓడి కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని, అనంతరం పాదయాత్రగా ఉక్కు అడ్మిన్ బిల్డింగ్‌కు చేరుకుంటామన్నారు. చర్చల్లో స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు నమ్మి రమణ, జి.శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు మంత్రి రవి, ఉమ్మడి అప్పారావు పాల్గొన్నారు.

# అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం



**హైదరాబాద్ మార్చి 27 తరంగాలు**
అరుణాచల్ ప్రదేశ్‌లోని బిచోమ్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో స్వల్ప భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేల్‌పై 2.8 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. ఇది తక్కువ తీవ్రత కలిగి ఉండటంతో పెద్దగా ప్రభావం చూపలేదని స్పష్టం చేసింది.

# సబ్‌మెరైన్ మునిగి ఆరుగురు మృతి



**హైదరాబాద్ మార్చి 27 తరంగాలు**
ఈజిప్టులోని రేవు నగరమైన హుర్ఘడలో విషాదం చోటుచేసుకుంది. ఎర్ర సముద్రంలో పర్యటించడానికి వెళ్లిన పర్యాటకుల సబమెరైన్ మునిగిపోయింది. ఈ ప్రమాద సమయంలో సబ్‌మెరైన్‌లో దాదాపు 40 మంది ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. వారిలో 6 మంది మృతి చెందారు. మరో తొమ్మిది మందికి గాయాలు కాగా.. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

### -ఏఐవైఎఫ్




**ఆలేరు ఆర్సీ, మార్చి27(తరంగాలు):** అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) మోటాకొండూర్ 3వ మండల మహాసభ మండల అధ్యక్షులు బీరకాయల మధు అధ్యక్షతన గురువారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్ లు మాట్లాడుతూ మోటాకొండూర్ మండలంలో నిరుద్యోగ సమస్య చాలా ఇబ్బందికరంగా ఉన్నదని మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు యూత్ డిక్లరేషనుతో పాటు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించింది కానీ నేటి వరకు అమలు చేయలేదు అని అన్నారు. రాష్ట్రంలో ఉన్నటు వంటి ప్రభుత్వ ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో అటు బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టులు ఉన్న నియామకాలు మాత్రం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని అన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా ఆలేటి బాలరాజ్, అధ్యక్షులుగా బీరకాయల మధు, ఉపాధ్యక్షులుగా గట్టి పాముల సునీల్, మారబోయిన దేవరాజ్, ప్రధాన కార్యదర్శిగా బోలగాని అశోక్, సహాయ కార్యదర్శులుగా మంచాల మచ్చ గిరి,ఇందిరియాల రేవతి, కోశాధికారిగా గట్టి కొప్పుల శ్రీకాంత్, గంధ మల్ల రాకేష్, బీరకాయల గణేష్ తోపాటు 21 మంది కౌన్సిల్, 9 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగని మాణిక్యం, నల్ల రాములు, బోగారం పాండు, సాయికుమార్, శ్రీనివాస్, రమేష్, వినయ్ కుమార్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ
# జడ్పీహైస్కూల్ కొరటికల్ విద్యార్థుల ర్యాలీ









**ఆలేరు ఆర్సీ, మార్చి27(తరంగాలు):** రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తహ కార్యక్రమంలో భాగంగా గురువారం(తేది:27-03-2025) రోజున కొరటికల్ గ్రామములో ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీగా వెళ్లి గ్రామంలోని చెరువును సందర్శించి రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దటినీ గుర్తించి , ప్రతి గ్రామంలో చెరువులను , కుంటలను , అడవులను కాపాడుకోవాలని తెలుసుకున్నారు.గ్రామము లోని పెద్ద మర్రి చెట్టును సందర్శించి దానిపై నివసిస్తున్న వివిధ జీవులకు ఇదే ఆవాసమని తెలుసుకొని , నేటి మొక్కలే రేపటి వృక్షాలు అని ప్రతి ఒక్కరూ రాబోయే రోజులలో మొక్కలను నాటాలని కోరారు. గ్రామాల్లో పెద్ద పెద్ద వృక్షాలు ఉండటం లేదని అందుకే వర్షాలు పడడం లేదని అన్నారు. మహా వృక్షాలు ఉన్న రైతులకు ప్రోత్సహకాలు ఇవ్వాలని అన్నారు. తదనంతరం పాఠశాలలో జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న మాట్లాడుతూ ఈ భూప్రపంచానికి మొక్కే దిక్కుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ నరేందర్ రెడ్డి ,ఉపాధ్యాయులు స్వామి,రవి ,వర ప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ ,వెంకటేశంలు, పాల్గొన్నారు.

# గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

### పాదయాత్ర ప్రారంభ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్





**ఆలేరు ఆర్సీ, మార్చి27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున ఆలేరు మండల ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ పటేల్ గూడెం నుండి ఆలేరు తహసీల్దార్ కార్యాలయం వరకు సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో 12 కి మీ ప్రజా చైతన్య పాదయాత్రను నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరై పాద యాత్రను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్ మాట్లాడుతూ ఆలేరు నుండి గుండ్లగూడెం , శ్రీనివాసపురం , పటేల్ గూడెం ఇతరగ్రామాలకు వెళ్ళడం కోసం ఉన్న రహదారి మొత్తం గుంతల మయంగా మారిందని వెంటనే రోడ్డు మరమత్తులు చేయాలని , గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ నిర్మాణం చేయాలని , దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించడం కోసం తీసిన కాలువలకు నీరు తీసుకవచ్చి ఇక్కడి రైతాంగానికి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు.ఎండిన ప్రతి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం మండల కమిటి నిర్వహిస్తున్న పాదయాత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. మంచినీటి సమస్య పరిష్కరించాలని ఆలేరు తహసీల్దార్ ఆఫీస్ ముట్టడిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ఆలేరు మండలంలోని మంచినీటి సమస్య , ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆలేరు తహసీల్దార్ ఆఫీస్ ముట్టడిలో ముఖ్య వక్తగా పాల్గొన్న కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రజా సమస్యలు పరిష్కరించాలని గురువారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర పటేల్ గూడెం నుండి గుండ్లగూడెం మీదుగా ఆలేరు పట్టణంలో మెయిన్ రోడ్ నుండి మండల తహసీల్దార్ కార్యాలయం చేరుకొని వందలాది మందితో ధర్నా చేసి ముట్టడించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ పటేల్ గూడెం , గుండ్ల గూడెం , శ్రీనివాసపురం , శర్భణాపురం గ్రామాలతో పాటు మండలంలోని అనేక గ్రామాలలో తీవ్ర నీటీ సమస్య నెలకొన్నదని వెంటనే ప్రజలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డ్స్ లేక , ఇండ్లు , ఇండ్ల స్థలాలు రాక , పింఛన్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని నాయకులు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు మరిచిపోయారని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.రహదారులు సరిగా లేక నిండు గర్భిణులు గుంతల మయంగా ఉన్న రోడ్ పై గుండ్ల గూడెం రైల్వే గేట్ వద్దనే డెలివరీ అయిందంటే సమస్య తీవ్రతను అర్థం చేసుకోని రోడ్ కు మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు.పెద్ద ఎత్తున జరిగిన ధర్నా వద్దకు తహసీల్దార్ వచ్చి సమస్యలు విని వారంలోపు మంచి నీటి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.వారంలోపు సమస్య పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని మండల కార్యదర్శి దుపాటి వెంకటేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శర్బణాపురం నుండి మోటకొండూరుకు బిటి రోడ్ వేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ కి మండల సమస్యలతో కూడిన వినతిపత్రం, ప్రజల వ్యక్తిగత దరఖాస్తులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యం ఏ ఇక్బాల్ పాల్గొని ప్రసంగించారు. పాదయాత్ర బృందానికి సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ నాయకత్వం వహించగా బృందంలో సూదగాని సత్య రాజయ్య , జూకంటి పౌల్, నల్లమాస తులశయ్య , పిక్క గణేష్ , మిట్ట శంకరయ్య , చౌడబోయిన యాదగిరి ,గ్యార అశోక్ లు పాదయాత్రలో పాల్గొనగా నాయకులు దాసి శంకర్ ,బొమ్మగంటి లక్ష్మీనారాయణ,గ్యార బాస్కర్ ,చెక్క పరిశరాములు, కొండా సుధాకర్ రెడ్డి ,అందే అంజయ్య ,ఉపేంద్ర , పోశమ్మ , పార్వతమ్మ , సోములు , అంజమ్మ , రేణుక , అండాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలన

### పరిశీలించిన తహసీల్దార్, ఎంపిడిఓ



**ఆలేరు ఆర్సీ, మార్చి 27(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ నందు గురువారం రోజున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. లబ్ధిదారులు నిర్మాణం మొదలైన ఇళ్ళను పరిశీలించి త్వరత్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించిన వారిలో తహసీల్దార్ లావణ్య, ఎంపిడిఓ జె రాములు నాయక్, ఆర్ఐ మల్లికార్జున్,పంచాయతీ కార్యదర్శి ఆంబోజు శేఖర్,ఎఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, ఇళ్ల లబ్ధిదారులు వేముల ఉపేందర్, కొన్న నరేష్, కొమిరెల్లి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ముస్లింలకు నిత్యావసర కిట్ల పంపిణీ చేసిన జడల యశిల్ గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి 27(తరంగాలు):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు సామాజిక వేత్త, బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ సహకారంతో భువనగిరి మండలం ముత్తి రెడ్డి గూడెం, బస్వపూర్ గ్రామాల్లో మాజీ గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల కిట్లను అందజేసేందుకు సహకరించిన జడల యశిల్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపిన మైనారిటీలు. వారు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు,మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశంలో కూలీలా హాజరు పట్టికను తనిఖీ

### మస్టర్ రోల్ చేసిన ఏపీఓ రమేష్



**మార్చి 27(తరంగాలు): యాదాద్రి భువనగిరి జిల్లా** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వపల్లి గ్రామంలో గురువారం రోజు ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశంలో ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్ గౌడ్ పాల్గొని పనులు చేస్తున్న కూలీలా హాజరును(మస్టర్ రోల్ కాల్ చేశారు)తనిఖీ చేశారు. హాజరైన కూలీలతో మాట్లాడుతూ రోజువారీ కూలీ 300ల రూపాయలు పొందేలా కొలతల ప్రకారం పనులు చేయాలని సూచించారు. ఎండలు అధికంగా ఉంటున్నాయి అందువలన ఉదయాన్నే 6గంటలకు పనులు ప్రారంభించి12గంటల వరకు పూర్తియాలని అన్నారు.వీరివెంటా టీఏ శ్రీశైలం, ఏఫ్ఏ శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# జవహర్ నవోదయ కు ఎంపిక కావడం పట్ల హర్షం



**గణపురం మార్చి 27 (తరంగాలు):** గణపురం మండల కేంద్రానికి చెందిన ఇంజపెల్లి వర్షంత్ జవహర్ నవోదయ విద్యాలయం మామునూరు వరంగల్ లో .సీటు సాధించడం పట్ల ప్రోబెల్ మోడల్ హై స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. మండల కేంద్రానికి చెందిన ఇంజపెల్లి కిరణ్ సంజన,ల కుమారుడు ఇంజపెల్లి వర్షంత్ ఎంతో కష్టపడి చదివి సీటు సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ , యాదగిరి గౌడ్, పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డిలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వర్షంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.